# ఒక్కసారి మా ఊరు పోయిరావాలి

కథల సంపుటి




గంటి భానుమతి

## కథాసూచిక


- మరోసారి .............................................. 7
- ఒక్కసారి మా ఊరు పోయి రావాలి ............... 16
- అమ్మతనం అంటే! ................................... 25
- నిర్మాల్యం ............................................ 34
- చర్మం కింది సౌందర్యం ............................ 43
- అదిగో భద్రాద్రి ....................................... 51
- ఆ రావిచెట్టు కింద.................................. 61
- ఉత్త పాదరసం మనిషి ............................. 68
- దీపం కింది నీడ ..................................... 77
- పెద్దరికం అంటే...! ................................. 85
- వచ్చిపోయే మబ్బులు............................... 96
- డాబా యిల్లు....................................... 102
- మళ్ళీ లెక్క తప్పింది .............................. 108
- స్త్రీ ..................................................... 115
- చీకటి కడుపున కాంతి పుంజం.................. 121

# ఒక్కసారి మా ఊరు పోయి రావాలి

"ఒక్కసారి మా ఊరు పోయి రావాలి , జ్ఞాపకాల బరువుతో తిరిగి రావాలి"

ఇదే నా మనసులో నర్సాయ్ ఫొటో పంపించినప్పటినుంచి తిరుగుతోంది.

"ఈ ఫొటో నీకు ఎన్నో ఎన్నో ఏవేవో, గుర్తుకు తెస్తాయి.నీ అరవయ్యో పుట్టిన రోజుకి ఇంతకన్నా మంచి కానుక ఏం ఉంటుంది?"

నిజమే! ఇంతకన్నా మంచి కానుక ఏం ఉంటుంది! అపురూపమైనది విలువ కట్టలేనిది.

పసుపు రంగులోకి దిగిపోయిన ఆ ఫొటోని చూడగానే చెప్పేయచ్చు అది చాలా పాతదని.అందులో ఓ పది మంది పిల్లలున్నారు. నలుగురు మగపిల్లలు. అందరం పరికిణీ కండువా వేసుకుని, ఓ జడ ముందుకి మరో జడవెనక్కి వెనక్కి వేసుకున్నాం. ఓజడలో మల్లెపూల మాల వేళ్ళాడే లాగా పెట్టాం. తెలీకుండా నాలో నేను నవ్వుకుంటున్నాను.ఇది ఆ రోజుల్లో ఫాషన్.

ఓ ఫోటో ఇంత సంతోషాన్నివ్వగలదా!

ఆ ఫొటోని దీక్షగా చూస్తూండిపోయాను. ఆ పిల్లలందరూ నా క్లాసువాళ్ళే... లీలగా ఒక్కొక్కళ్ళే గుర్తొస్తున్నారు.

నర్సాయ్ తను మాత్రం ఎక్కడ ఉందో ఓ పెన్సిల్ తో చిన్నగా మార్క్ చేసింది.దాని పక్కనే నేను. నేను ఎంత సన్నగా ఉన్నానో.! ఓనల్ల ఓణీ పూల పరికిణి ఇంత కాటుక పొడుగు బొట్టూ నా ఫొటో చూసుకుని నాలో నేనే నవ్వుకున్నాను.

కొబ్బరి చెట్లు, గోదావరి, ఓ రెండు పడవలు, అచ్చు సినిమాలో లాగా ఉంది మా వెనకాల ఉన్న దృశ్యం.

మా బడి కి దగ్గర్లో ఉన్న ఓ అమ్మవారిగుడికి వెళ్ళినప్పుడు కొత్తగా బడిలో చేరిన కొండల్రావు మేష్టారు తన దగ్గర ఓ కెమేరా ఉంటే, దాన్ని తీసుకొచ్చారు. దానితోనే మా అందరికి ఫొటోలు తీసారు. ఆ తర్వాత అందరికీ తలో కాపీ ఇచ్చారు. నాది ఎక్కడ పోయిందో ఏమో తెలీదు నా దగ్గర మాత్రం లేదు.

ఈ రోజున నర్సాయి ఆ ఫొటో పంపి నాకు ఓ మంచి బహుమతినే యిచ్చింది. ఎన్నింటినో గుర్తుకు తెచ్చింది.

అందుకే అనిపిస్తోంది, మా ఊరు వెళ్ళి రావాలని... ఒక్కసారి చూసి రావాలని.

వెంటనే నర్సాయికి ఫోన్ చేసాను.

“నీకు గుర్తుందా! పాలగుమ్మి వారి పాట .....పంటచేల గట్ల మీద నడవాలి, ఊహలేమో రెక్కలొచ్చి ఎగరాలి. ఒక్క సారి మా ఊరు పోయి రావాలి.జ్ఞాపకాల బరువుతో తిరిగి రావాలి. ఈవేళ నేను అదే పాడుకుంటున్నాను.”

వెంటనే నర్సాయ్ కూడా నాతో గొంతు కలిపింది. ఆ సంతోషం, నా పుట్టిన రోజుకి మరో కానుక.

ఆ తరవాత ఏవేవో మాట్లాడుకున్నాము. ఫోను పెట్టేసాను.

మా ఊరు వెళ్ళాలి... ఒక్కదాన్నే వెళ్ళాలి... ఎవరూ వద్దు.నేను మాత్రమే వెళ్ళాలి.

ఎక్కడికెళ్ళినా పిల్లలని తీసుకుని వెళ్ళడం అలవాటు.కాని ఈ సారికి మాత్రం కాదు. ఒక్కసారికి పిల్లలని ఆయన చూసుకోగలరు.నా పుట్టిన రోజుకి ఈమాత్రం ఆయన చేయగలరు.

# నిర్మాల్యం

**నా**కు నిద్ర పట్టడం లేదు. కారణం పెద్దగా ఏం లేదు. కొడుకు ముచ్చటగా అడిగాడు, ‘ఒక్కసారి మీ ఊరు తీసుకెళ్లు...’ అని. ‘అబ్బే... ఇప్పుడు కాదులేరా.. మరోసారి..’ అని అనడానికి లేదు. వాడేం చిన్నవాడేం కాదు. ముప్పయ్యేళ్లు దాటినవాడు. పెద్ద చదువు చదివాడు. పెద్ద ఉద్యోగం పెద్ద ఊళ్లో చేస్తున్నాడు. ఆ మాటకొస్తే నాక్కూడా అరవై ఈ మధ్యే దాటింది.

ఓసారి వెళ్తే... అన్న ఆలోచన నాక్కూడా చాలాసార్లు వచ్చింది. కానీ, మమ్మల్ని ఉంచుకోలేకపోయిన ఆ నేలని మళ్లీ చూడాలనిపించలేదు. అప్పుడప్పుడు కోపం వచ్చేది. బాధ కలిగేది. చేదుగా అనిపించేది.

నెత్తిన ఓ మూట, చేతిలో ట్రంకు పెట్టెతో మా ఊరు వదలినప్పుడు నా వయసు పదిహేను సంవత్సరాలు.

ఎందుకు మా ఊరు వదలాల్సి వచ్చిందో, అవి అన్నీ కూడా ఓ కథలాగా రాయాలనుకున్నాను. కానీ రాయలేకపోయాను. ఆ తర్వాత కడుపులో పేగులు రాయనీయలేదు. నిద్రకి వాలిపోతున్న కళ్ళు సహకరించలేదు.

దుబాయ్లో రాద్దామనుకున్నాను. అక్కడ రాయలేదు. ఆఖరికి పట్నం వచ్చాక, రాయగలిగాను. పూర్తిగా కాదు. ఏవో కొన్ని పేజీలు.

ఆ పేజీల్లోని అక్షరాలు నా అనుభవాల్లోంచి జాలువారినవి. అవి నలిగిపోయిన మల్లెపూలు. పరిమళాలు యిగిరిపోతున్న పారిజాతాలు కావు.

అయినా ఆ అక్షరాలని చదవడానికి నిశ్చయించుకున్నాను. "ఈ పుట్టిన గడ్డని హృదయపు లోతుల్లోంచి ప్రేమించొద్దు. సెలయేటి నీళ్లు, వేళ్ల మధ్య నుంచి జారిపోతూ, ప్రవాహంలో కలిసిపోతూంటే, యేటి గలగలలతో నవ్వుల్ని కలపొద్దు, తూరుపు కొండల మీద నుంచుని ఉదయిస్తున్న సూర్యుణ్ణి, నిశ్శబ్దంగా చూడొద్దు. పక్షులు కిలకిల మంటూంటే, పాట పాడాలని అనుకోవద్దు. గుండెలోని చిన్న ముక్కని ఆ గుట్టల్లో, లోయల్లో వదిలేయద్దు. ఎందుకంటే.... భయం.... నిరాశ, కోపం. జీవితాల్ని మింగేసింది. మా. ఊరి అందాల్ని దొంగిలించేసింది. ఎంత ప్రేమిస్తే అంత పోతుంది." ఇవే మొదటి పేరాలో రాసినవి.

గుండె ఎక్కడో పట్టేసింది. చదవలేకపోయాను.

ఇప్పుడు ఆ ఊరు ఎలా ఉందో ఏ చిన్న బాధ లేకుండా అలాగే ఉంటుందన్న నమ్మకం లేదు. కానీ అలాగే ఉంటుందన్న నమ్మకం లేదు. కానీ అలాగే ఉండాలని నేను అంతరాంతరాల్లో కోరుకున్నా ఉండదు. అక్కడ మారణకాండ లుండకూడదు. భయం, బాధ, ఏడుపులు ఉండకూడదు. ఆ ఊరూ, ఆ నేల అలాగే ఉండాలని అనుకున్నా ఉండదు.

అక్కడ ప్రకృతి ఇచ్చిన అందం ఉంది.

ఏ రోజున ఏం జరుగుతుందో అన్న భయం ఉంది. ఆ ఆ రెండూ ఉన్న జీవితాలు మావి.

పుస్తకం మూసేశాను.

మరోసారి ఇలాంటివి రాయలేను. ఎందుకంటే మళ్లీ అలాంటి జీవితం రాదు. అలాంటి అనుభవాలు వద్దు. అందుకే కథ రాయలేకపోయాను. అప్పుడూ, ఇప్పుడూ కూడా అంతే.

పుస్తకం మూసేశాను. కానీ, నాకు అందులో రాసినది గుర్తే ఇన్ని ఏళ్లయినా అన్నీ గుర్తు.

# చర్మం కింది సౌందర్యం

"మిమ్మల్ని నర్సాపురం బస్సు ఎక్కించే పూచీ నాది" ఆ పాక హోటల్లో అందులో కూర్చున్నవాళ్ళకి టీలు, పకోడీలు, వేడి వేడి పునుగులు అందిస్తున్న ఆ మనిషి నాతో అన్నాడు.

ఈ మనిషిని ఎక్కడో చూశాను. ఎక్కడా! గుర్తుకు రావడం లేదు. పాక ముందున్న బల్లమీద కూర్చున్న నేను అతన్నే చూస్తున్నాను.

ఈ గాలీ వానా లేకపోతే, ఈ సరికి జోగన్న ఇంటికి వెళ్ళిపోయి సంబంధం, లాంఛనాలు మాట్లాడుకునే వాడినే. సంబంధం కుదిరింది కానీ, మాట్లాడుకోవాలి కదా! గంటనుంచీ అలాగే కూర్చున్నాను.

వర్షం అంతకంతకూ పెద్దదయిపోతోంది.

పాకముందున్న రాటలపైన కప్పిన ఎండుతాటాకులు, గాలికి పెద్ద శబ్దం చేస్తూ ఎగిరెగిరిపడుతున్నాయి. గాలి ఇంకొంచెం పెద్ద దయిందంటే, అవి ఎగిరిపోవడం ఖాయం.

జోగన్న ఇల్లు, రేవుకి దగ్గరేనంటే, పంటుమీద వైన తేయం (గోదావరి పాయ) దాటి, ఒడ్డునే ఉన్న ఈ హోటల్ యజమానిని జోగన్న గురించి అడిగాను "నే తీసుకెళ్తానండి; తర్వాత నర్సాపురం బస్సెక్కిస్తాను. ఆ పూచీనాది" అన్నాడు.

పాకలోని వాళ్ళంతా వెళ్ళిపోయారు. నేనొక్కడికే మిగిలాను. మళ్ళీ జోగన్న సంబంధం. నర్సాపురం గురించే ఆలోచిస్తూ ఎదురుగా ఉన్న వైనతేయాన్ని చూస్తున్నాను.

అవతలి గట్టునున్న ఆకాశంలోకి చొచ్చుకుపోయి నట్లుగా ఉండే పొడుగు కొబ్బరిచెట్లు పిచ్చిపట్టినట్లుగా ఊగుతూ కనిపిస్తున్నాయి. ఇవతలి గట్టుమీదనున్న చెట్లు భయంకరమైన శబ్దాన్ని చేస్తున్నాయి.

అంతవరకూ లోపల ఉన్న ఆ మనిషి, బయటికి వచ్చి, బల్లలు, ఇతర సామగ్రిని లోపల పెట్టే ప్రయత్నం చేస్తున్నప్పుడు పరీక్షగా చూశాను.

నల్లటి నలుపు, ఎర్ర టీషర్టు, ఖాకీలాగు, చెవులకి, ముక్కుకి వెండి పోగులు, ఓ కాలు కొంచెం పొట్టి, వీర భద్రుడే. అదే నడక, అదే ముక్కు, అదే మొహం. కాక పోతే ఆ వీరభద్రుడు అప్పుడు ఓ పద్నాలుగు, పదిహేనేళ్ళవాడు. ఆ వీరభద్రుడు మా అందరికీ ఓ ఆట వస్తువు. ఏడిపించేవాళ్ళం, ఆడించేవాళ్ళం. ఎప్పుడూ కళ్ళెత్తేవాడు కాడు. ఏదీ అనేవాడు కాదు. పైగా ఎంతో వినయంగా, నమ్రతగా మాట్లాడేవాడు. ఇప్పుడు కూడా అదే వినయం. ఈ మనిషి ఆ వీరభద్రుడేనా! అవునా! కాదా! తెలిసేదెలా! పేరు కనుక్కుంటే సరి.

బల్లల్ని లోపలికి జరుపుతున్న ఆ మనిషి, నా దగ్గరగా వచ్చినప్పుడు అడిగాను "నీ పేరేమిటి"?

"మురమళ్ళ వీరభద్రం అండి."

అదే పేరు. ఇంకా ముందుకెళ్ళనా! నువ్వు ఫలానా ఊళ్ళో ఫలానా వారింట పాలేరువేనా!అని అడిగితే బావుంటుందా! ఆ హోదా నచ్చకనే కదా, ఈ పాక హోటల్ పెట్టుకున్నది. అడిగి, ఆనాటిని గుర్తుచేసి,ఈ మనిషిని బాధపెట్టడం మంచిదేనా! మనసులో అడగాలని ఉన్నా అడగదల్చుకోలేదు.

ఆనాటి వీరభద్రుడు గుర్తొచ్చాడు. తాతగారికి సీరియస్‌గా ఉందంటే, మనవల్ని, మనవరాళ్ళని చూడాలని ఉందంటే, బాబయ్యలు, అత్తయ్యలు, పిల్లలు అందరం

# ఉత్త పాదరసం మనిషి

బాబాయిలందరూ ఓ ప్రత్యేకమైన జాతి అని మా పిల్లల నమ్మకం. చదువుకోమని అనరు. ఏరా, వెధవా! మార్కులెందుకు తక్కువొచ్చాయి. పద, మీ మేష్టారుని అడుగుతా', అంటూ బడికి రారు. వీళ్లు కథల మాంత్రికులు. కథలు చెప్తూ నిద్ర పుచ్చేస్తారు.

మా కాశీ బాబాయి కూడా అంతే. దేవుడు వాళ్లనలా పుట్టించాడు మరి. మాకు చెట్లు ఎలా ఎక్కాలో, ఓ చిన్న కొడవలి, తోకబుట్టని, గెడకర్రకి ఎలా కట్టాలో, మామిడికాయలు ఎలా కోయాలో మాకు నేర్పించాడు.

ఎక్కడ తీర్థం జరిగినా, రెండెడ్ల బండిని పురమాయించేవాడు. దాన్లో అందరం కూచుని వెళ్లేవాళ్లం. చీకటి పడితే ఎడా పెడా లాంతర్లు తగిలించుకుని మరీ వెళ్లేవాళ్లం. కడుపు పేలిపోయేలా పుణుకులు, పకోడీలూ, పాల ఐసులు కలర్ షోడాలు ఇప్పించేవాడు.

రోజూ వైనతేయంకి తీసుకెళ్లేవాడు. అక్కడే స్నానం చేసి యింటికి వచ్చేవాళ్లం.

“భేతాళ సంబరం, వీరభద్దురుడి సంబరం వెళ్దాం” అంటూ మమ్మల్ని వైనతేయం దాటించి, అద్దరివెళ్లాక గుర్రబ్బండి మాట్లాడి తీసుకెళ్లేవాడు.

చుట్టుపక్క గ్రామాల్లో భాగవతం కడ్తున్నా నాటకాలు వేస్తున్నా ఓ సైకిలు మీద, నన్ను మా యింకో ఇద్దరి అత్తయ్యల పిల్లల్ని వేసుకుని తీసుకెళ్లేవాడు. రాత్రి అంతా అక్కడే ఉండి, ఏ తెల్లవారుఝామునో వచ్చేవాళ్లం. మాకోసం దుప్పట్లని, మంచినీళ్ల మరచెంబుని కూడా తెచ్చేవాడు.

కొన్ని రోజులు పోయాక బాబాయి కనిపించలేదు. ఇంట్లో అంతా కంగారు పడ్డారు. మా అందరికీ భయం వేసింది. ఓ వారం అయ్యాక యింటికి వచ్చాడు. నాటకాలు చూస్తూ, వాళ్లతోనే ఉండిపోయానని అన్నాడు.

ఏ నాటకాలు చూసాడో, ఆ కథలూ, పద్యాలు, డైలాగులూ మా ముందర అభినయిస్తూ పాడేవాడు.

మా నాన్నకీ, కాశీ బాబాయికి మధ్య నలుగురున్నారు. ముగ్గురు అత్తయ్యలు ఓ బాబాయి. వాళ్లందరికీ పెళ్లిళ్లయిపోయాయి. అత్తయ్యలు కూడా మా ఊర్లోనే మరో వీధిలో ఉంటారు. బాబాయి, పిన్ని వాళ్లకి నలుగురు పిల్లలు. నేనూ నా తర్వాత ఉండే నలుగురు, కాశీ బాబాయి, బామ్మ ఓ ఇంట్లో ఉంటాం. అత్తయ్యల పిల్లలు వాళ్లింట్లో ఉండకుండా మాతోనే ఉంటారు. రాత్రి మాత్రం పడుకోడానికి వెళ్లేవారు. ఒక్కోసారి వాళ్ళ పడకలు మాతోనే.

మాకు మిగిలిన వాళ్లంటే కొంచెం భయం ఉంది. కానీ కాశీ బాబాయి అంటే భయం లేదు. గౌరవం లేదు. కానీ, చెప్పలేనంత ప్రేమ. ఎంతో యిష్టం.

ఓసారి కాశీ బాబాయి వెళ్లి, ఓ నెలవరకూ రాలేదు. ఏ నాటకాల కంపెనీ వాళ్లతోనో వెళ్లిపోయి ఉంటాడని అన్నారు. అయితే ఈసారి వచ్చేప్పుడు ఓ హార్మణీ పెట్టె తీసుకొచ్చాడు.

వీధరుగు మీద కూచుని పద్యాలు, పాటలు పాడడం మొదలెట్టాడు. మళ్లీ వెళ్లిపోయాడు.

"ఉత్త పాదరసం మనిషి. ఇలా కనిపిస్తాడు. అలా దోబూచి పెట్టి వెళ్లిపోతాడు " అని అంటూంటే మాకర్థం కాలేదు.

నాకూ కాశీ బాబాయికి మధ్య పన్నెండేళ్ల తేడా ఉంది. ఆ వ్యత్యాసం ఓ అడ్డు కాలేదు. నన్ను తనతో సమానంగా చూసేవాడు.

# పెద్దరికం అంటే....!

"పల్లవీ" అంటూ ఇంట్లోకి వచ్చింది రజని.

డైనింగ్ టేబుల్ దగ్గరున్న పల్లవి తలెత్తి తల్లిని చూసింది.

తల్లి మొహంలోని భావాలు గమనించింది. చటుక్కున కళ్లు వాల్చింది.

"స్మితకి ఆర్నెల్ల పరీక్షలని, ఆ తరువాత జరిగిన స్లిప్ టెస్టులనీ పేపర్లు ఇచ్చేసారట. నీకివ్వలేదా?"

"స్మిత వేరే సెక్షన్. వాళ్లకిచ్చారేమో అయితే..."

"అయితే అంటావేంటి. నీక్కూడా పేపర్లిచ్చారా? అది చెప్పు".

"మా టీచర్ ఈమధ్య రావడంలేదు" నిర్లక్ష్యంగా తల తిప్పకుండా ఏదో రాసుకుంటూ ఉండి పోయింది.

రజనికి ఇంకేమనాలో తెలీలేదు.

""సరేలే. పేపర్లు ఇచ్చినప్పుడు చెప్పు. నేను ఓసారి చూసి సంతకం పెడతాను".

"చూపిస్తాలే.. కానీ ఈ మార్కులు దేనికి లాభంలేదు. వీటిని బోర్డు మార్కులతో కలపరుకదా. ఈ మార్కులకి విలువ లేదు".

రజని తెల్లబోయింది. తరువాత ఊగిపోయింది కోపంతో.

"అందుకని పేపర్లు చూపించవా. మార్కులు తెలియనీయవా. విలువ లేదుట విలువ" గట్టిగా అంది.

"విలువ ఏమిటి... దేనికి విలువలేదు" అంటూ శివప్రసాద్ అడుగు పెట్టి ఇద్దర్నీ చూస్తూ కూర్చున్నాడు. ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. తమ మాటలు విన్నాడేమో అన్న భయం ఆ ఉలికిపాటులో వుంది.

అదేదీ గమనించని శివప్రసాద్ బూట్లు విప్పుకుంటున్నాడు.

"ఏం డాడీ! ఇంత తొందరగా వచ్చావేం ఇవాళ".

"నువ్వు నన్నడిగావు ఇదే ప్రశ్న నేను మీ మమ్మీని అడగాలనుకుంటున్నాను".

"అంటే" రజని మొహం ముడుచుకుంటూ అంది.

"అంటే నీకు తెలుసు. ఈ సమయంలో నువ్వు వుండవు. ఉన్నా కొంత మంది ఆడవాళ్లు నీతో ఉంటారు" నవ్వేసింది రజని.

"అదా! ఇవాళ సక్సేనా ఇంట్లో కిట్టీ పార్టీ వుంది. తొందరగా మొదలయింది. తొందరగా అయిపోయింది. వాళ్లమ్మాయి యుయస్ నుంచి వస్తోంది. వీళ్లు ఏర్‌పోర్టుకి వెళ్తున్నారు. కొంతమంది రోజ్ ఎగ్జిబిషన్‌కి వెళ్తున్నారు. నేను పల్లవితో మాట్లాడాలని వచ్చేసాను" అంటూ పల్లవి వైపు తిరిగింది.

"ఇవాళ స్మిత వాళ్లమ్మ స్మిత మార్కుల గురించి చెప్తూ ఒకటే గొప్పలు పోతోంది. మన పల్లవి కూడా అదే స్కూలు, అదే క్లాసు కదా. దీనికి ఎన్ని మార్కులు వచ్చాయో, ఎందులో స్మితకన్నా ఎక్కువ వచ్చాయో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో ఇంటికి వచ్చాను. కానీ నిరాశే. ఇదేమో పేపర్లే ఇవ్వలేదంటోంది".

పల్లవి వెంటనే తల్లిని చూసింది.

"నిజంగానే ఇవ్వలేదు. ఇస్తే చూపించనా. అయినా ఎప్పుడూ మార్కులు, చదువు గురించేనా? ఇవాళ శుభదినం. మీ ఇద్దరూ ఇంటికి తొందరగా వచ్చేసారు. బయటకెళ్దాం. ఏం డాడీ సరేనా?"

"బయటకా" వినరాని మాట వింటున్నట్లుగా అన్నాడు.

# స్త్రీ

చల్లగాలి మెల్లిగా, బద్ధకంగా వీస్తోంది.

చుట్టూరా ఉన్న పూల తీవెల్లోంచి మెత్తని తావి వస్తూ మత్తు కలుగ చేస్తోంది.

వీణ వాయించి, వాయించి, అలసి పోయిన సరస్వతి వీణని పక్కనుంచి, లేచి, మబ్బుల పరుపు మీద, మల్లెపూల దుప్పటి పరచిన పానుపు మీద ఒకింత తన శరీరాన్ని వాల్చింది.

చల్లదనాన్నిస్తున్న చంద్రుడు ఆకాశం మధ్యలోకి వచ్చేసాడు.

గబుక్కున గుర్తొచ్చింది పక్కమీదకి భర్త రాలేదని. "ఏవిటీ యింత పని! ఓవర్ టైమ్ ఏమైనా చేస్తున్నారా!" అని అనుకుంటూ, చిన్నగా ఆవలించి, పానుపు దిగి, నాజూకుగా, కాలి అందియల శబ్దం పెద్దగా రాకుండా ముని వేళ్ళ మీద నడుస్తూ సృష్టికర్త దగ్గరకెళ్ళి నుంచుంది.

రతీదేవిలా ఉన్న భారతిని కన్నెత్తి చూడలేదు. పన్నెత్తి పలుకరించలేదు. పెదవి కదిలించి చిరునవ్వు నవ్వ లేదు. అసలు పట్టించుకోలేదు ఆమెని. భర్త నిర్లక్ష్యానికి కించిత్ బాధపడింది. ఆగిపోలేదు. వెనక్కి వెళ్ళిపోలేదు పైగా యింకొంచెం ముందుకి కదిలింది.

"ఏం ఆర్డరో..... తెలుసుకోవచ్చా" అని పలుకరించింది.

"నిరభ్యంతరంగా. మీ జాతిదే. ఇదివరకూ ఇచ్చిన ఆర్డర్‌లో సున్నితంగా నాజూకుగా ఉన్నారుట. అందుకని కొన్ని మార్పులు చేయాలంటూ ఇచ్చారు.

"అదిగో, అక్కడుంది ఆ స్పెసిఫికేషన్స్, ఓసారి చదువు" ఓ క్షణం ఆగి మాట్లాడి తన పని చేసుకుంటున్నాడు సృష్టికర్త.

"మొదటిది" అంటూ చదవడం మొదలెట్టింది సరస్వతి.

"వాషబుల్ కానీ ప్లాస్టిక్ కాదు" అని భర్తని చూసింది.

"అవును. వాషబుల్ అందుకని  ప్లాస్టిక్ కాకుండా కొత్త రకం మట్టిని వాడాను. చాలా స్ట్రాంగ్. ఢక్కాముక్కీలకి ఆగే రకం లాంటిదన్నమాట. తల దగ్గర యింకా స్ట్రాంగ్‌ది పెట్టాను. రక్షణ కోసం అన్నమాట. ఊఁ.... తర్వాత....చదువు...."

"రెండోది ఏ పార్టు పోయినా, మళ్ళీ వేసుకునే విధంగా," ఇదివరకూ ఈ క్లాజుండేది. కానీ ఇప్పుడు కొంచెం మాడిఫై చేసి అన్నమాట.

"మూడోది... అందరూ తినగా మిగిలిపోయినవి తినేయడం, మిగలకపోతే, మంచినీళ్ళు తాగేయడం, ఒక్కొక్కసారి, ఓ కప్పు కాఫీతోనో, ఓ గ్లాసుడు మజ్జిగ తేట తోనో గడిపేసి, చకచకా పనిచేయడం......" చదవడం ఆపి, మొహం చిట్లించింది సరస్వతి.

"ఇంకా యిందులో మార్పులా! మార్పంటే కడుపు మాడ్చుకోవాలి. అయినా స్త్రీలు సగం మంది చేస్తున్నది యిదే. ఇది పాతదే."

"ఒప్పుకుంటాను దేవీ. ఒప్పుకుంటాను. ఆ స్పెసిఫికేషన్స్‌లో అన్నీ మార్చాలని లేదు. అందుకని దీన్లో మార్పు ఏం లేదు...ఊఁ.... తర్వాతది..."

"ఓ చిన్నస్పర్శ. చక్కటి నవ్వు ఓ మంచి మాట, చిన్నముద్దు చాలు ఈ జాతికొచ్చే రోగాలని నయం చేయడానికి అలాంటి శరీరం ఉండాలి. కాలు విరిగినా, నూటా మూడు జ్వరం ఉన్నా ఇంట్లో వాళ్ళకోసం ఏదైనా చేసే లాగా అన్నమాట." చదివాక ఆమె గుండె చెమ్మగిల్లింది. అదే స్త్రీలోని పరిమళం. ఆ సువాసన ఆమెని అంటిపెట్టుకుని ఉంటుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Okkasari+Maa+Ooru+Poyi+Ravali](http://kinige.com/book/Okkasari+Maa+Ooru+Poyi+Ravali)**

* * *